- మస్క్ 'స్టార్ లింక్'కు గ్రీన్‌సిగ్నల్
- యూఎస్ వీసా ఇంటర్వ్యూలకు 14 నెలలు
- నకిలీ ఉద్యోగులకు 230 కోట్ల జీతం
- నీటిని, కరెంటును మింగేస్తున్న ఏఐ
- అమర్‌నాథ్ యాత్ర 38 రోజులే

.....లోపలి పేజీల్లో



మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA




## ఆర్బీఐ డబుల్ ధమాకా

- అర శాతం తగ్గిన రెపో రేటు
- 50 బేసిస్ పాయింట్లు దిగి 5.50 శాతానికి చేరిక
- సీఆర్‌ఆర్ కోతతో బ్యాంకులకు రూ.2.5 లక్షల కోట్లు

› 8


శనివారం SATURDAY 7.6.2025 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 14 Pages: 14 | సంపుటి (Volume): 14 ॥ సంచిక (Issue): 343 ॥ వెల (Price) రూ.6.50 | ద్వాదశి

శనివారం, సూర్యోదయం: 5-41, సూర్యాస్తమయం: 6-49. శ్రీ విశ్వావసు నామ సంవత్సరం ఉత్తరాయణం గ్రీష్మ రుతువు జ్యేష్ఠ మాసం శుక్ల పక్షం తిథి: ద్వాదశి పూర్తి. నక్షత్రం: చిత్త ఉదయం 9-39 వరకు, తదుపరి స్వాతి. వర్జ్యం: పగలు 3-57 నుంచి సాయంత్రం 5-45 వరకు. రాహుకాలం: ఉదయం 8-58 నుంచి ఉదయం 10-36 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 5-41 నుంచి ఉదయం 7-17 వరకు. అమృతకాలం: రాత్రి 2-47 నుంచి తెల్లవారుజామున 4-35 వరకు. రామలక్ష్మణ ద్వాదశి.

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline




- చెరువులను ఆక్రమించారంటూ సామాన్యుడి ఇంటి కూల్చివేత!
- ట్రాఫిక్ ఇబ్బందులంటూ చిరు వ్యాపారిని రోడ్డున పడేస్తున్న బుల్డోజర్!
- ఏడాదిన్నరగా హైదరాబాద్ నగరంలో నేలకూలుతున్న నిర్మాణాలకు లెక్కేలేదు!
- గిరిజన రైతుల పచ్చని పొలాల్లో ఫార్మా కంపెనీలు!
- దశాబ్దాలుగా రైతులు నమ్ముకున్న భూముల్లో ఇథనాల్ ఫ్యాక్టరీ!
- అదే జీవనాధారంగా బతుకుతున్న బడుగు రైతుల పొలాల్లో గోశాల!
- 18 నెలలుగా హైదరాబాద్ మహానగరం చుట్టూ సన్న, చిన్నకారు రైతుల రోదనలు!

# బడుగు-రైతే సర్కారు టార్గెట్

**నిరు పేదలపైనే ప్రతాపం**

- పట్టణాల్లో చెరువులు, ట్రాఫిక్ పేరిట కూల్చివేతలు
- నిత్యం ఏదో చోట నేలమట్టమవుతున్న నిర్మాణాలు
- బడా బాబుల అక్రమాల వైపు కన్నెత్తి చూడని తీరు
- సాకులతో నగరం చుట్టూ బలవంతపు భూసేకరణ
- 16 నెలలుగా రైతులకు కంటి మీద కునుకు కరువు
- మరోవైపు అసైన్డ్ భూములపై వాలుతున్న 'పెద్దలు'
- సన్న, చిన్నకారు రైతులే లక్ష్యంగా భూముల దందా!

'మార్పు' అంటూ అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.. రాష్ట్రంలో పెద్ద మార్పునే తెచ్చింది.. 'పేదలను కొట్టాలె.. పెద్దలకు పెట్టాలె' అన్న విధానాన్ని అమలు చేస్తున్నది. బడుగులు, పేద రైతులను టార్గెట్‌గా చేసుకొని ఏడాదిన్నరగా ఆయా వర్గాలకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నది. రోజుకో కూల్చివేత.. వారానికో బలవంతపు భూసేకరణ అన్నట్టుగా పల్లె, పట్టణం తేడా లేకుండా నిరుపేదలతో చెడుగుడాడుతున్నది.

బ్యాంకు రుణంతో ఇల్లు కట్టుకున్న సామాన్యుడు.. ఉపాధి కోసం రోడ్డు పక్కన షాపు పెట్టుకున్న చిరువ్యాపారి.. తరతరాలుగా ఒకట్రెండెకరాల అసైన్డ్ భూములే ఆధారంగా బతికీడుస్తున్న సన్న, చిన్నకారు రైతు.. ఏడాదిన్నరగా వీళ్లనే లక్ష్యంగా చేసుకొని రేవంత్ సర్కారు పాలన సాగుతున్నది. 'కూల్చివేతలు-భూసేకరణ' అనేది సర్కారు బండికి జోడెడ్లుగా మారాయి. ఏడాదిన్నరగా రాష్ట్రంలో ఒక్క కొత్త ప్రాజెక్టుకూ తట్టెడు మట్టి తవ్వని కాంగ్రెస్ ప్రభుత్వం, వందలకొద్దీ నిర్మాణాలను నేలకూల్చుతూ సామాన్యుల కంట కన్నీళ్లను పారిస్తున్నది. › 2

**రైతు భరోసాలో రెండుసార్లు తప్పు జరిగింది**



- ఇదే విషయాన్ని ముఖ్యమంత్రికి చెప్పిన
- పొరపాటును ఒప్పుకొన్న మంత్రి తుమ్మల
- ఈసారి ముందుగానే ఇస్తామని వెల్లడి

హుస్నాబాద్‌లో రైతు మహోత్సవం ప్రారంభం › 3

## • గంధమల్ల కాళేశ్వరం ప్రాజెక్టు కాదా!



**కేసీఆర్ ప్రాజెక్టులకు రేవంత్ శంకుస్థాపన**


*బీఆర్ఎస్ హయాంలో శంకుస్థాపన చేసిన ప్రాజెక్టులకే సీఎం రేవంత్‌రెడ్డి శుక్రవారం మళ్లీ భూమిపూజ చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లాలోని తుర్కపల్లి మండలం తిరుమలాపూర్‌లో గంధమల్ల రిజర్వాయర్ సహా పలు కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు.*

## పదేండ్లు సమయమిస్తే ట్రిలియన్ డాలర్ ఎకానమీ చేస్త!

- *కేసీఆర్‌ను పడగొట్టడమే నా లక్ష్యం.. అది పూర్తయ్యింది*
- *అద్భుతమైన ఫ్యూచర్ సిటీని ఈ ప్రపంచానికి అందిస్త*
- *ఎవరు అడ్డం పడినా మూసీనది పక్షాళన చేసి తీరుతా* › 11
- *బెల్టుషాపు కోసం మహిళలను భర్తలే పైసలడిగే పరిస్థితి తెచ్చిన*

*తిరుమలాపూర్ సభలో సీఎం రేవంత్*

## కాళేశ్వరాన్ని కాదంటే గంధమల్లకు నీళ్లెట్ల?



- ఏపీ అక్రమంగా ప్రాజెక్టులు కడుతుంటే కళ్లప్పగిస్తారా!
- బీజేపీ ఎంపీలు కండ్లు తెరవాలి
- బాబుకు కాంగ్రెస్ దాసోహం
- అబద్ధాలకు రేవంత్ అంబాసిడర్
- గోబెల్స్ ఉంటే ఉత్తమ్‌ను చూసి ఉరేసుకునేటోడు: హరీశ్ › 11
- కాళేశ్వరం ప్రాజెక్టుపై నేడు పవర్ పాయింట్ ప్రజెంటేషన్

**ఎన్ని కూలలే.. ఎన్ని బాగుకాలే!** ప్రత్యేక కథనం 10వ పేజీలో

## సీడబ్ల్యూసీ, మహారాష్ట్ర అభ్యంతరాల వల్లే రీడిజైన్

- క్యాబినెట్ ఆమోదంతోనే కాళేశ్వరం ప్రాజెక్టు
- కొత్త రాష్ట్రం, నిధుల కొరత వల్లే కార్పొరేషన్
- పరిస్థితుల వల్లే బడ్జెట్ అంచనాల పెరుగుదల
- జస్టిస్ పీసీ ఘోష్ ఎదుట ఈటల వెల్లడి



హైదరాబాద్, జూన్ 6 (నమస్తే తెలంగాణ): కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ), మహారాష్ట్ర ప్రభుత్వం అభ్యంతరాలు తెలిపినందువల్లే ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును కాళేశ్వరం ప్రాజెక్టుగా రీడిజైన్ చేయాల్సి వచ్చిందని బీజేపీ ఎంపీ, మాజీ మంత్రి ఈటల రాజేందర్ వెల్లడించారు. క్షేత్రస్థాయి పరిస్థితుల కారణంగానే కాళేశ్వరం ప్రాజెక్టు బడ్జెట్ అంచనాలు పెరిగాయని జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌కు తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బరాజ్‌లపై ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఎంక్వయిరీ కమిషన్ శుక్రవారం బీఆర్కే భవన్‌లో విచారణ చేపట్టింది. ఈ విచారణకు 113వ › 11వ పేజీలో

## బనకచర్లపై కేంద్రమంత్రులు స్పందించాలి

తెలంగాణ హక్కులను కాపాడాలి: మంత్రి ఉత్తమ్ › 11



## సుదీర్ఘ క్యాబినెట్ సాధించిందేంది?

- 6 గ్యారెంటీల అమలు ఊసేది?
- అన్ని వర్గాల ప్రజల ఆశలపై నీళ్లు
- ఏడాదిన్నర కాంగ్రెస్ పాలన దగా
- అడుగడుగునా కమీషన్ల పర్వం › 13
- మండలిలో ప్రతిపక్ష నేత సిరికొండ
- ఉద్యోగులకు నిరాశే : దేవీప్రసాద్
- బనకచర్ల ప్రాజెక్టుపై చర్చేది?: పల్లె

## డీఏనా? బిచ్చమా?

**ఉద్యోగులంటే అంత చులకనా?**

- ఒక్క డీఏకు 3 కమిటీలు, 6 చర్చలా?
- పీఆర్సీ అమలుకు మరో కమిటీనా?
- సర్కారు తీరుపై ఉద్యోగుల్లో ఆగ్రహం
- పోరాడాల్సింది పోయి భజనలా? అంటూ జేఏసీ నేతలపై విమర్శలు
- హర్షం వెలిబుచ్చడంపై విస్మయం › 13
- సమరమే శరణ్యమంటున్న ఉద్యోగులు


## ఆర్టీసీ ఆశలు ఆవిరి!

- ఆర్టీసీ కార్మికులకు సర్కారు మొండిచెయ్యి!
- క్యాబినెట్ మీటింగ్‌లో కనీస ప్రస్తావనే లేదు
- చర్చకు రాని సమ్మె హామీలు, ఆర్టీసీ విలీనం
- తాయిలాల ప్రకటనపై సిబ్బందిలో నిరాశ › 13
- 9న ఆర్టీసీ కార్మిక సంఘాల జేఏసీ భేటీ?



## జైట్లీకి చెప్పే లండన్‌కు పారిపోయా

- విజయ్ మాల్యా సంచలన వ్యాఖ్యలు
- ఆర్థిక నేరాళ్లతో బీజేపీ నాయకుల లోపాయికారీ ఒప్పందం బట్టబయలు!
- పాకిస్థాన్‌కు ముందే సమాచారమిచ్చి విదేశాంగ మంత్రి దాడి చేస్తారు › 7
- ఆర్థిక మంత్రికి ముందే సమాచారమిచ్చి ఆర్థిక నేరాళ్లు దేశం విడిచి పారిపోతారు
- నరేంద్ర మోదీకి చెందిన మొత్తం వ్యవస్థ సరెండర్ అయినట్టుగా ఉంది: విపక్షం



## ఇందిరమ్మ ఇండ్లపై తన్నుకున్న కాంగ్రెసోళ్లు

- నచ్చినోళ్లకు ఇచ్చుకున్నారని దాడులు
- ఒకరినొకరు తోసుకుంటూ పిడి గుద్దులు
- మంచిర్యాల జిల్లా నెన్నెల భూభారతి సదస్సులో రచ్చరచ్చ › 9

## మావోయిస్టు కీలక నేత అడెల్లు ఎన్‌కౌంటర్



- ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లాలో ఘటన
- మృతుడు తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడు › 9
- ఆయనపై రెండు రాష్ట్రాల్లో 45 లక్షల రివార్డు
- భాస్కర్ స్వగ్రామం ఆదిలాబాద్ జిల్లా బోథ్